క్లుప్తంగా

ఎమ్మెల్సీ కవితను కలిసిన సుధాకర్‌రావు



దేవరుప్పుల: ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ స్టేట్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు(డాక్టర్‌సాబ్) ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కవిత సీఎం కేసీఆర్ పరిపాలనకు అద్దం పట్టేలా వైద్యపరంగా విశిష్ట అనుభజ్ఞులైన డాక్టర్‌సాబ్ ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతారని ఆశాభావం వ్యక్తం చేసినట్టు బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు మొలుగూరి రమేష్ తెలిపారు.

మల్లికార్జున్‌ఖర్గేను కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఢిల్లీలోని అతని కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖర్గేకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో జరగనున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో వాస్తవ పరిస్థితులను ఖర్గేకు వివరించారు. అనంతరం ఇందిరను ఖర్గే శాలువాతో అభినందించారు.

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



యాదగిరి

చిల్పూరు: లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వడితం యాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ సాయిరాం లారీ ఓనర్స్ యూనియన్ సమావేశం కమిటీ ఎన్నిక యూనియన్ అధ్యక్షుడు జక్కుల రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిని గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నవీన్‌కుమార్, రాకుల రాజు, నరేష్, రఘు పాల్గొన్నారు.

సన్మానం



బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కందుకూరు సోనీ ఎస్సైగా ఎంపిక కావడంతో పలువురు నాయకులు సన్మానించారు. ఆదివారం జీపీ కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు. మేకల శ్రీనివాస్‌రెడ్డి, కోడూరి మహాత్మాచారి, నల్ల సంపత్, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నిక



జనగామ రూరల్: మండలంలోని 12 గ్రామాల నుంచి వడ్లకొండలో భవన నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు కలిసి వారి హక్కుల సాధన కోసం 9 రంగాల నుంచి అంబేడ్కర్ భవన నిర్మాణ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా శివరాత్రి మైసయ్య, ప్రధాన కార్యదర్శి జుట్టు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు ఇదులకంటి లక్ష్మయ్య, సలహాదారుడు పసుల రమేష్, సంఘం గౌరవ అధ్యక్షుడుగా టి.మల్లేష్ ఎన్నికయ్యారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

జఫర్‌గఢ్: మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామానికి చెందిన తాటికాయల ఎల్లయ్య (75) అనే వృద్ధుడు ఎంజీఎం అస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తాటికాయల ఎల్లయ్య గ్రామ పంచాయతీలో వాటర్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 14వ తేదీన ఎల్లయ్య ఇంటి వద్ద బీపీ డౌన్ అయి కిందపడటంతో తలకు గాయమైంది. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవపంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాజీవ్ సేవలు మరువలేనివి



జనగామ: కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న నాయకులు



జనగామ: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



తరిగొప్పులలో..

జనగామ: దివంగత, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఆర్టీసీ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్, సర్వాల నర్సింగారావు, జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవి యాదవ్, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్ యాదవ్, ధర్మ గోవర్ధన్ రెడ్డి, అల్లం ప్రదీప్‌రెడ్డి, వీరారెడ్డి దామోదర్ రెడ్డి, రామగళ్ళ విజయ్, ఎండి గౌస్, మోటే శ్రీనివాస్ పాల్గొన్నారు.

పొన్నాల క్యాంపు కార్యాలయంలో..

టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య క్యాంపు కార్యాలయంలో దివంగత, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, చితకింది మల్లేష్, లోక్కుంట్ల ప్రవీణ్, ఎండీ మాజీద్, జాఫర్ షరీఫ్, కాముని జయ ఉన్నారు.

రఘునాథపల్లి: రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మేకల నరేందర్ అన్నారు. రాజీవ్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, అల్లిబిల్లి కృష్ణ, గాదె మహేందర్‌రెడ్డి, కడారి రవి,



బచ్చన్నపేటలో..



పాలకుర్తిలో..

జీడికంటి రాజ్‌కుమార్, మినుముల వెంకట్‌రెడ్డి, రంగు రాజు, ఉప్పలయ్య, మహేష్ పాల్గొన్నారు.

కొడకండ్ల: సాంకేతిక విప్లవానికి నాంది పలికి అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపి దేశాభివృద్ధి కోసం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్లా అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ జయంతిని నిర్వహించారు. రవీందర్, అంజయ్య, భిక్షపతి, రమేష్, వంశీకృష్ణ, భిక్షం పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ అల్వాల రాధ ఎల్లయ్య, పుష్ప బాలకిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాష్ట్ర సాంస్కృతిక సేనా అధ్యక్షుడు చక్రాల రఘు, అనుమలు మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, ఆదినారాయణ పాల్గొన్నారు. అలాగే ఎల్లరాయని తొర్రూరులో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలవేసి జయంతిని నిర్వహించారు.

తరిగొప్పుల: రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. మంద చంద్రయ్య, ముడికె కుమార్, చెవిటి అర్జున్, శెట్టి సదయ్య ఉన్నారు.

దేవరుప్పుల: రాజీవ్‌గాంధీ జయంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సీతారాంపురం అనాథ వృద్ధ శరణాలయంలో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపుమేరకు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు నారెడ్డి నరసింహారెడ్డి, మరాఠి స్వామి, ఉప్పుల అనిల్ పాల్గొన్నారు.



రఘునాథపల్లి: రాజీవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కొడకండ్లలో..



దేవరుప్పుల: సీతారాంపురంలో పండ్ల పంపిణీ

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న అభిమన్‌గాంధీనాయక్

కొడకండ్ల: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గిరిజనులను వర్గీకరణ చేస్తామన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని గిరిజన జాతికి క్షమాపణ చెప్పాలని జీసీసీ మాజీ చైర్మన్ అభిమన్‌గాంధీనాయక్, ఎంపీపీ జ్యోతి, బీఆర్‌ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మంగ్యానాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం గిర్నితండా, కొడకండ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కలిసికట్టుగా ఉంటున్న గిరిజన జాతు ల మధ్య రేవంత్‌రెడ్డి చిచ్చు పెట్టాలని చూస్తున్నాడని, వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పకుంటే గిరిజనుల తడాఖా చూపిస్తామని వారు అన్నారు. సర్పంచ్ రాజ్‌కుమార్, నరేష్, వెంకన్న, రాజన్న, దేవేందర్, సోమాని, బాలు, దేవ్‌సింగ్, శ్రీనునాయక్, శ్రీరాంగాంధీ, ధర్మ, మంచ్యా తదితరులు పాల్గొన్నారు.

అభినందనీయం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పాలకుర్తి టౌన్: హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం రూ.3 కోట్లు కేటాయింపు కేటాయించడం అభినందనీయమని గౌడ హక్కుల పోరాట సమితి నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని వావిలాలలో సంఘం మండల సంఘం అధ్యక్షుడు పాడిశెట్టి వెంకన్న అధ్యక్షతన కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు మూల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గిరగాని సమ్మయ్య, తాళ్ల సోమనారాయణ, మండల కార్యదర్శి గూడ యాదగిరి, సర్పంచ్ గంట పద్మ భాస్కర్, ఎంపీటీసీ నల్ల మౌనిక అశోక్, సొసైటీ అధ్యక్షులు కోల సోమయ్య, ఉప సర్పంచ్ కోల రాములు తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకి గుణపాఠం తప్పదు'



మాట్లాడుతున్న మడిపల్లి శ్యాం

జఫర్‌గఢ్: వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేస్తే బీజేపీకి రాజకీయంగా గుణపాఠం తప్పదని ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపెల్లి శ్యాం మాదిగ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపెలి శ్యాం మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చి విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో బీజేపీకి రాజకీయంగా మాదిగలు బుద్ధిచెప్పటం ఖాయమన్నారు. నాయకులు రాజశేఖర్ మాదిగ, గాదె శ్రీధర్, చింత ఎల్లస్వామి, తాటికాయల హరికృష్ణ, రడపాక సత్యం, యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

జనగామ రూరల్: ఈనెల 24న వైఎస్సార్ భవన్‌లో నిర్వహించనున్న ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ మేకల కళింగ రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల పరిషత్ ఆవరణలో సంస్మరణ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదల పక్షాన తన గొంతుకను వినిపించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. యాసారపు కర్నాకర్, తాళ్లపల్లి శివరాం, శ్రీనివాస్, కొమురయ్య, సిద్దులు, వెంకటయ్య, రవి, నాగరాజు, దానియల్, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

మాజీ ఎంపీ ఆర్‌ఎస్‌ను కలిసిన నాయకులు



ఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల: రాజకీయ కురువృద్ధుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వ టికెట్ ఆశిస్తున్న టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎన్‌ఆర్‌ఐ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. అలాగే మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిని కలిసి పాలకుర్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించినట్టు అల్లం ప్రదీప్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట వీరారెడ్డి దామోదర్ రెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



పట్టణానికి చేరుకున్న ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్ యాత్ర

జనగామ రూరల్: విద్యారంగ సమస్యలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సైకిల్ యాత్ర చేసి పలు సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. ఆదివారం యాత్ర పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, లవకుమార్, ఉదయ్, రాజు, సాగర్ యాకన్న పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి డిమాండ్ చేశారు. ఘన్‌పూర్‌లో ఆదివారం ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివే ఆర్థిక స్తోమత లేక ఇంటర్‌తోనే విద్యకు స్వస్తి పలుకుతున్నారు. ఏబీవీపీ మండల కన్వీనర్ పసునూరి సందీప్‌కుమార్, కాసాని శ్రీకాంత్, రాజు, కార్తీక్, వెంకీ పాల్గొన్నారు.

'ఎర్రబెల్లి'కి ప్రజల తోడ్పాటు ఉండాలి



ఉష సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా అభివృద్ధి ప్రదాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అన్ని వర్గాల ప్రజల తోడ్పాటు ఉండాలని ఎర్రబెల్లి చారిటబుల్‌ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఏల సోమసుందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నీరటి సోమయ్య, బిట్ల నరేష్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనంతరం బీఆర్‌ఎస్ యువజన మండల నాయకుడు కారుపోతుల గిరి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, పల్ల సుందర్ రామిరెడ్డి, బస్వ మల్లేషం, మాజీ ఎంపీపీ సోమన్న, భావ్ సింగ్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..



నివాళులర్పిస్తున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసే కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన మొండ్రాయికి చెందిన దొపాటి ఉప్పలయ్య మృతదేహానికి నివాళులర్పించి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పంపిన ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో మల్లేష్, శ్రీను, సిద్ధూ, భాస్కర్, హేమాని, సుధీర్, రవి, దేవయ్య, సాగర్, ఉమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



బచ్చన్నపేట: ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్



కొడకండ్ల: ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు



రఘునాథపల్లి: నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న కిషన్ కుటుంబాన్ని సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి పరామర్శించి ఆర్థికసాయం ఆదివారం అందజేశారు. బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, వార్డు మెంబర్ కరుణాకర్, శ్రీనివాస్, సిద్దులు, సందీప్ పాల్గొన్నారు.

కొడకండ్ల: తమ చిన్న నాటి మిత్రుడైన అనంతోజు కాశీనాథమ్‌కు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ స్నేహితులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల కాశీనాథం తల్లి చంద్రకళ అనారోగ్యంతో మృతి చెందగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్నకుమార్ చొరవ తీసుకొని 32 మంది స్నేహితుల ద్వారా రూ.22,500 పోగు చేయడంతో పాటు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ అందించిన రూ. 2 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. అశోక్, అక్బర్, మమత, సంధ్య, మహ్మద్ రఫీక్, పల్లె సోమశేఖర్ ఉన్నారు.

నర్మెటలో..

నర్మెట: బీఆర్‌ఎస్ నాయకుడు ప్రజ్ఞాపురం శ్రీనివాస్ తల్లి లక్ష్మి (67)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. కాగా, మండల కేంద్రం సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వార్డు సభ్యులు బాలకృష్ణ, మహేందర్, గీతారెడ్డి, కుమార్, పి.సత్యనారాయణ, గణేష్ ఉన్నారు.

లింగంపల్లిలో..

చిల్పూరు: మండలంలోని లింగంపల్లికి చెందిన కంకటి కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా, సర్పంచ్ ఏదునూరి రవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 2వేల ఆర్థికసాయం అందజేశారు. ఉప సర్పంచ్ కంకటి రాజన్న, రచ్చ రవీందర్, ఆకోజు వెంకటేశ్వర్లు, నరసయ్య, అపరాదపు రాజు, కుమార్, కనుకయ్య, కొయ్యడ సత్తయ్య, రజనీకాంత్ ఉన్నారు.

నివాళి

రఘునాథపల్లి: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, గ్రామంలోని పరపతి సంఘాల అభ్యున్నతికి స్వర్గీయ పబ్బ రమేష్ చేసిన సేవలు మరువలేనివని శ్రీలక్ష్మీనరసింహస్వామి పరపతి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మోర్తాల మహేందర్, మేకల శంకరయ్య అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఇటీవల మృతిచెందిన రమేష్ దశదిన కర్మలో సంఘం సభ్యులతో వారు పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. పరపతి సంఘం ప్రతినిధులు యాదగిరి, శ్రీనివాస్, దామెర వెంకన్న, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మైసారావు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జఫర్‌గఢ్: సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



చిల్పూరు: సమ్మేళనంలో 1989-90 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

జఫర్‌గఢ్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1983–84 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన గురువులను శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సుదర్శన్, సత్యనారాయణ, కిశోర్‌సింగ్, గణేష్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు లోనే ఉపేందర్, గుంటి శ్రీనివాస్, తాటికాయల యాకయ్య, దిందాయల్‌సింగ్, శైలేందర్‌సింగ్, వాసంత, లక్ష్మి, నజీమా, ఉత్తమరెడ్డి, వెంకటనారాయణ, దామెర రమేష్, సారంగపాణి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రంలో 1989–90 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణగోని రమేస్, నారగోని డిష్‌వెంకన్న, రాజశేఖర్. ఉమ, రాంచంద్రారెడ్డి, రేణుక, దేవి, మంజుల, సునీత, పూలమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.